తొలి సమయం
బుధవారం , 31 - 12 -2025

## ఇల్లందు మండల మరియు పట్టణ ప్రజలకు పోలీస్ వారి సూచనలు

తొలి సమయం, ఇల్లందు డిసెంబర్, 30.




డీఎస్పీ చంద్రబాను ఆదేశాల మేరకు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.సురేష్ మాట్లాడుతూ మీరందరూ నూతన సంవత్సర వేడుకలు, మీ మీ కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని కోరుతున్నాము.యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయబ్రాంతులకి గురి చేయవద్దు. చేస్తే అటువంటి వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయి మరియు కేసులు నమోదు చేయబడతాయి .బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసినట్లతే కేసులు నమోదు చేయబడును ...గొలుసుకట్టు దుకాణాలల్లో మద్యం విక్రయించినా సేవించినా కేసులు నమోదు చేయబడును .నూతన సంవత్సరం సందర్భంగా ఇల్లందు నలు వైపులా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదు.మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మీ సంతోష సమయం పోలీస్ స్టేషన్ లో గడపకండి. స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దు.

## మద్యం మత్తులో డ్రైవింగ్‌కు కఠిన చర్యలు

### నూతన సంవత్సరం వేడుకల్లో చట్టానికి లోబడండి

### గంగారం ఎస్ఐ రవికుమార్

తొలిసమయం కొత్తగూడ




గంగారం మండలంలో వ్యాప్తంగా డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని గంగారం ఎస్ఐ రవికుమార్ కోరారు.డిసెంబర్ 31 మరియు జనవరి 1 తేదీల్లో డీజే కార్యక్రమాలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేసిన ఎస్ఐ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే రోడ్లపై క్రాకర్స్ కాల్చడం, కేకులు కట్ చేయడం కూడా నిషేధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మద్యం మత్తులో అసభ్య ప్రవర్తనను సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని గంగారం ఎస్ఐ రవికుమార్ హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకలను ఆనందంగా జరుపుకుంటూనే, చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం



తొలి సమయం పెబ్బేరు డిసెంబర్ 30

పెబ్బేరు మున్సిపాలిటీ లోని చెనిమిళ్ళ, పెబ్బేరు శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాలలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనాని భక్తిశ్రద్ధలతో భక్తులు దర్శించు కున్నారు. పెబ్బేరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి వారికి అమృతాభిషేకం, ప్రత్యేక అలంకరణతో పూజలు స్వామివారికి పల్లకి సేవ, వైకుంఠ ద్వార దర్శనం అనంతరం స్వామి వారికి పుష్పార్చన తుల శార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో హిందూ జాగృతం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారా యణం, లింగాష్టకం, కాలభైరవాష్టకం లను పాటించడం అనంతరం భవద్గిత పారాయణం చేయడం జరి గింది. వక్తలచే ముక్కోటి వైకుంఠ ఏకాదశి విశిష్టతను భక్తులకు వైకుంఠ ఏకాదశి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన ఏకాదశి. ఇది ముఖ్యంగా శ్రీ మహావిష్ణువు ఆరాధనకు అంకితం. ఈ రోజు ఉపవాసం, జపం, ధ్యానం, పూజలు చేయడం ద్వారా పాపాలు తొలగిపోతాయని, మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వాసం ఉంది. ముఖ్యంగా వైష్ణవ సంప్రదాయంలో ఈ ఏకాదశికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందనీ వివరించారు. సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు స్వామికి పల్లకి సేవ నిర్వ హించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు నిర్వ హించారు. కార్యక్రమంలోవేణుగోపాలస్వామి ఆలయ, భూ మి పరిరక్షణ సమితి సభ్యులు, షిరిడి సేవా సమితి సభ్యులు, అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, శివ మారుతి ఆలయ కమిటీ సభ్యులు, రామలింగేశ్వర ఆలయ సేవా సమితి సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార బలంతోనే గెలుపు..

### పోలీసులతో గృహ నిర్బంధాలు!

### కొత్తగూడ సన్మాన సభలో బడే నాగజ్యోతి, భూపతి శ్యామల సంచలన వ్యాఖ్యలు





తొలిసమయం కొత్తగూడ

పంచాయతీ ఎన్నికల్లో అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ అక్రమంగా గెలిచిందని ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆరోపించారు.
మంగళవారం కొత్తగూడ, గంగారం మండలాల్లో బిఆర్ఎస్ మద్దతుతో ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను పోలీసులతో హౌస్ అరెస్ట్ చేయించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. డబ్బును ఎరగా చూపి, అధికార బలంతో అక్రమ మార్గంలో గెలిచారు తప్ప ఇది ప్రజా విజయం కాదు" అని విమర్శించారు.
భూపతి శ్యామల ఆవేదన:
కొత్తగూడగ్రామపంచాయితిలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి భూపతి శ్యామల మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గుర య్యారు. "నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. పోలీసులతో మా ఇంటిని ముట్టడించి, మమ్మల్ని ప్రచారానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. మా కుటుంబం ద్వారా రాజకీయంగా ఎదిగిన సీతక్క గారే ఈరోజు మమ్మల్ని ఇబ్బందులకు గురిచేయడం బాధాకరం. పోలీసులతో భయపెట్టి గెలవొచ్చు కానీ, ప్రజల మనసులను గెలవలేరు. రానున్న రోజులు మావే" అంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొ మ్మనబోయిన వేణు, ఈసం సమ్మయ్య, సూరయ్య, వీరన్న, సురేష్, అజ్మీరా రమేష్కాసుల సాంబయ్య పాల్గొన్నారు.